



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 212

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 31 డిసెంబరు 2023


## రైతు భరోసా, పింఛన్లపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ

- పాత లబ్దిదారులకు యథాతథంగా వస్తాయని వెల్లడి
- కొత్త వారే దరఖాస్తు చేసుకోవాలని సూచన
- అభయ హస్తం దరఖాస్తుల అమ్మకంపై సీరియస్
- సచివాలయంలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



**తెలంగాణ, కలంకౌంటర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం క్లారిటీ ఇచ్చారు. ఈ పథకంతో పాటు అభయహస్తం దరఖాస్తులకు సంబంధించి నెలకొన్న గందరగోళాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. ఈమేరకు శనివారం సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతు భరోసా పథకానికి, పింఛన్లకు కొత్త వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఈ ప్రయోజనం (రైతు బంధు, పింఛన్) పొందుతున్న వారి ఖాతాల్లో యథావిధిగా డబ్బులు వేస్తామని స్పష్టం చేశారు. ఈ పథకాలపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. అభయహస్తం దరఖాస్తుల అమ్మకాలపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ప్రజాపాలన కేంద్రాలలో సరిపడా దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా దరఖాస్తులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.



**సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ సీపీఎం రాష్ట్ర కమిటీ**

–హైదరాబాద్,కలంకౌంటర్ :


## ముఖ్యమంత్రి ని కలిసిన పీవీ సింధు



**హైదరాబాద్,కలంకౌంటర్ :** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు

## జగన్ సినిమా అయిపోయింది...ఓటమి భయం పట్టుకుంది

- జగన్ ప్రతిపక్ష నేతగా కూడా పనికి రాడు
- బటన్ నొక్కుడు పేరుతో జగన్ బొక్కుడు సాగింది
- రాష్ట్రంలో ఓట్ల దొంగలు...ప్రజలారా మీ ఓటు జాగ్రత్త
- కప్పం కట్టించుకోవడానికే పెద్దిరెడ్డి కుప్పం వస్తున్నాడు
- కుప్పం నియోజకవర్గం రామకుప్పం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



**రామకుప్పం,కలంకౌంటర్ :** గాడితప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడమే తన లక్ష్యమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. సంక్షేమ పథకాలకు బటన్ నొక్కుడు కార్యక్రమం పేరుతో జగన్ బొక్కుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మండపడ్డారు. ప్రకటనలతో సాక్షి పత్రికకు దోచిపెడుతున్నారని అరోపించారు. రాష్ట్రంలో ఓట్ల దొంగలతో పాటు ప్రజల ఆస్తులు కొట్టేసే దొంగలు కూడా తయారయ్యారని విమర్శించారు. జగన్ సినిమా అయిపోయిందని..ఓడిపోతున్నాడని ఆయనకు కూడా అర్ధమైందన్నారు. సామాజిక న్యాయం అంటున్నారని, రెడ్లలోనూ పెద్దిరెడ్డి, సజ్జల రెడ్డి, సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి తప్ప ఏ రెడ్డీ బాగుపడలేదన్నారు. ఈ నలుగురు రెడ్లు బాగుపడితే రెడ్లంతా బాగుపడినట్లేనా అని ప్రశ్నించారు. జగన్ పాలనలో బలహీన వర్గాలు బాగుపడ్డాయా అని అన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో. .జగన్ సామాజిక న్యాయంలో కూడా న్యాయం అంతే అని చురకలు అంటించారు. మార్చాల్సింది మంత్రులు, ఎమ్మెల్యేలను కాదని..జగన్ ను మార్చాలని తెలిపారు. రామకుప్పం బహిరంగ సభలో చంద్రబాబు శుక్రవారం ప్రసంగించారు. "నా జీవితంలో ఎప్పుడూ చూడని అభిమానాన్ని నేడు రామకుప్పంలో చూశాను. 40 ఏళ్లుగా రామకుప్పం వస్తున్నా...35 ఏళ్లలో ఎన్నోసార్లు సీఎంగా కూడా వచ్చాను కానీ ఇంతటి ఘనస్వాగతం ఎప్పుడూ చూడలేదు. ప్రతి ఒక్కరి గుండెల్లో తెలుగుదేశంపార్టీ ఉంది...అది నా అదృష్టం. చంద్రన్నా మీరే మమ్మల్ని కాపాడాలని ఆడబిడ్డలంతా బయటకు వచ్చారు. పదేళ్ల వయసున్న చిన్నారులు కూడా హుషారుగా వస్తుండటంతో నా వయసు కూడా నేను మర్చిపోయాను. వయసు నాకు నంబర్ మాత్రమే. మీ ఉత్సాహం చూశాక, మా ఆడబిడ్డల ఉత్సాహం చూశాక..లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తానన్న నమ్మకం ఉంది. మీరు గ్రామగ్రామానికి వెళ్లి ఈ వంద రోజులు పని చేయండి.

**కుప్పంలో 30 రకాల కూరగాయలు పండిస్తున్నారు..** అన్ని రకాల కూరగాయలు పండుతాయని ఎవరూ ఊహించలేదు. నేను 20 ఏళ్ల క్రితం హైటెక్ అగ్రికల్చర్ విధానం తీసుకొచ్చాను...దాని ఫలితమే ఇప్పుడు ఇన్నిరకాల కూరగాయలు పండుతున్నాయి. చెల్దిగానిపల్లెలో ఇజ్రాయిల్ టెక్నాలజీ తీసుకొచ్చి, మైగ్రో ఇరిగేషన్ ద్వారా ఎస్సీలకు 100 శాతం రాయితీ ఇచ్చాను. మైక్రో ఇరిగిషన్ వల్ల పొదుపుగా నీటిని వాడుకుని మూడు ఎకరాలకు సాగునీరందించవచ్చు. కుప్పంకు నీటి ఎద్దడి లేకుండా చేయాలని చూశాను. హంద్రీనీవాను వి.కోట దాకా తీసుకొచ్చాను.. ఇన్ని రోజులు పట్టించుకోకుండా ఇప్పుడు నేనొస్తున్నానని కాల్వలు కదిలిస్తున్నారు. ఎన్నికలొస్తున్నాయని మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీ ఉండుంటే 2020కే పూర్తై హంద్రీనీవాతో చెరువులను నీటితో నింపేవాళ్లం. నేను పులివెందులకు నీళ్లిచ్చా...నువ్వు కుప్పంకు ఎందుకు నీళ్లవ్వవు.? పెద్దిరెడ్డికి కాంట్రాక్టులు మీదున్న ప్రేమ రైతులపై ఉండదు. హంద్రీనీవా నీళ్లు కావాలి..అది మన హక్కు. నీళ్లు పారించమంటే అవినీతి పారిస్తున్నారు ఈ దొంగలు. నాలెడ్జ్ ఎకనామీతో కుప్పం యువత మారాలని కలగన్నా..అందుకే మెడికల్, ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్, యూనివర్సిటీ కూడా తీసుకొచ్చాను. రామకుప్పంలో పిల్లలు నా కోసం స్కూలు నుండి బయటకు వస్తుంటే రాకుండా అడ్డుకున్నారు..వారిని అడ్డుకోవచ్చు కానీ వారి మనసులను అడ్డుకోలేరు. టీచర్లకు కూడా జీతాలు సరిగా ఇచ్చే పరిస్థితి లేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ కూడా సరిగా ఇవ్వడం లేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఎగ్గొడుతున్నారు. ప్రకటనల పేరుతో ఇష్టారీతిన దోచుకుంటున్నారు. రాష్ట్రంలో అందరికంటే ఎక్కువ బాధితులు పోలీసులే. అందరు రోడ్ల మీద ఉంటే జగన్ మాత్రం ప్యాలెస్ లో ఉన్నాడు. జనాన్ని మోసం చేశాడు..జాబ్ కేలండర్ ఉందా.? పరిశ్రమలు పెట్టాలంటే వచ్చేవారు లేరు..ఎవరన్నా రావాలన్నా వాటాలడగడంతో రావడం లేదు. అమర్ రాజా కంపెనీ కూడా వెళ్లిపోయింది. లులూ, అదానీ డేటా సెంటర్లు పోయాయి. రేపు జరిగే ఎన్నికలు మీ పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తాయి. పది వేలు ఇచ్చి లక్షలు దోచేస్తే మీ జీవితాల్లో ఎలా వెలుగులు వస్తాయి.? ఇది మోసం కాదా.? అంగన్ వాడీలకు తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని చెప్పి..నేను ఎప్పుడు అన్నానని ఇప్పుడు అంటున్నాడు.

**వైసీపీ నేతలు కూడా ఈ ప్రభుత్వంలో బాధితులే..** ఈ ప్రభుత్వాన్ని చూసి మోసపోయాం..నష్టపోయాం..మేము కూడా రెడ్లమే, రెడ్లు బాగుపడలేదు అని శాంతిపురంలో ఓ తల్లి చెప్పింది. సామాన్య ప్రజలకు కూడా అర్థమైంది...ఆస్తులకు రక్షణ ఉండదని. సర్వే చేసి మీకు చెప్పకుండా రికార్డులు రాసేశారు. కొత్త చట్టం ప్రకారం ప్రైవేటు వ్యక్తుల దగ్గర సమాచారం పెట్టుకుంటాడు. ఒకరు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేని వ్యక్తి జగన్. ఎస్సీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టారు.

## హోం మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్, తండ్రి బాబాజీరావు జన్మదిన వేడుకలు







**కొవ్వూరు,కలంకౌంటర్ :** రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ఆధ్వర్యంలో కొవ్వూరు టౌన్ లో గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్, తన తండ్రి జొన్నకూటి బాబాజీరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక యువరాజ్ ఫంక్షన్ హాల్ నందు ఈ కార్యక్రమాలు జరిగాయి. దైవజనులు, కొవ్వూరు నియోజకవర్గం ప్రజలు, నాయకుల సమక్షంలో భారీ కేక్ లను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే జొన్నకూటి బాబాజీ రావు జీవిత చరిత్రను వివరిస్తూ డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్ రాసిన రాగోలపల్లి టు రాజధాని పుస్తకావిష్కరణను చేశారు. అనంతరం హెూంమంత్రి తానేటి వనిత భవిష్యత్ లో అంతా మంచి జరగాలని, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆశీర్వదిస్తూ క్రైస్తవ పెద్దలంతా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొవ్వూరు నియోజకవర్గంలోని దాదాపు 800 మంది పాస్టర్ల దంపతులకు నూతన వస్త్రాలను హెూం మంత్రి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరుల అందరి ప్రార్థనలు, దీవెనలు జగన్ మోహన్ రెడ్డి, తమపై ఎల్లప్పుడు ఉండాలని ఆమె కోరారు. తన జొన్నకూటి బాబాజీరావు జిల్లా రాజకీయాలలో పరిచయం అక్కరలేని వ్యక్తి అన్నారు. రెండు పర్యాయాలు శాసన సభ్యునిగా పనిచేసి సుదీర్ఘకాలం రాజకీయాలు నెరిపి అజాత శత్రువుగా గుర్తింపు పొందారని తెలిపారు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలనే మాటను నిజం చేసిన వ్యక్తి అన్నారు. క్రమ శిక్షణ కలిగిన జీవితం, పెద్దల యెడల గౌరవం, ఆత్మాభిమానం, సేవాతత్పరత, ఎంతటి క్లిష్ట పరిస్థితిని అయినా ధైర్యంగా ఎదుర్కోవడం వంటి లక్షణాలు తమ జీవితంలో తండ్రిని చూసి నేర్చుకున్నానని తెలిపారు. ఈ సందర్భంలో తల్లి సుశీలమ్మ మరణాన్ని గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతం అయ్యారు. కొవ్వూరు నియోజక వర్గ ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు ఎప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత నాలుగున్నరేళ్లలో కొవ్వూరు నియోజకవర్గంలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు సీఎం కావాలంటే అని వివరించారు. దీనిలో భాగంగా అన్నదేవరపేట గ్రామానికి సంబంధించిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ ఒక వీడియోను వేదిక నుండి హెూంమంత్రి తానేటి వనిత విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాబాజీరావు కుటుంబ సభ్యులు హెూంమంత్రితో పాటు డాక్టర్ జొన్నకూటి సునీత దంపతులు డాక్టర్ జొన్నకూటి విజయ్ మోహన్ కుమార్ దంపతులు, చిరంజీవి ప్రణవి, దైవజనులు డా. ఏసు పాదం జాన్ వెస్లీ మల్లిపూడి దేవిద్రాజు బిషప్ కే జోసేఫ్, ఎస్. ఎడ్వర్డ్, బ్యాంక్ ఆఫ్ బరోడా డీజీఎం సాహు ఫాదర్ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనాని తో టిడిపి నేతల భేటీ



**కాకినాడ,కలంకౌంటర్ :** కాకినాడలో శనివారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన కాకినాడ పార్లమెంట్ పరిధిలోని తెలుగుదేశం అసెంబ్లీ ఇంచార్జులు, ముఖ్య నాయకులు.

# ముఖ్యమంత్రి ని కలిసిన మాజీ డీఎస్పీ



**హైదరాబాద్,కలంకౌంటర్ :** మాజీ డీఎస్పీ నళిని డా. బి. ఆర్. అంబేద్కర్ తెల ంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. తెలంగాణ సాధన కోసం తన ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన ఆమెకు తిరిగి ఉద్యోగం ఇవ్వడంలో ఉన్న అడ్డంకు లేంటని గతంలో పోలీసు అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ప్రశ్నించారు. తిరిగి డీఎస్పీగా ఉద్యోగం ఇవ్వలేకపోతే అదే స్థాయిలో మరేదైనా ఉద్యోగం ఇచ్చే అంశంపైనా ఆలోచించాలని సూచించారు. అవసరమైతే తనను కలిసేందుకు నళినికి అవకాశం కల్పించాలని కూడా సీఎం అధికారులకు తెలిపారు. ఈ నేపథ్యంలోనే నళిని ఈరోజు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు.

# గుడివాడ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు...



**గుడివాడ, కలంకౌంటర్ :** గుడివాడ పట్టణం మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నే శ్వర స్వామి వారి దేవస్థానంలో సంకటహర చతుర్దశి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య జరిగిన, హోమ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులతో కలిసి దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యుడు బంటుమిల్లి సూర్యనారాయణ రావు హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కల్యానార్థం మరియు మానవాళి హితం కోరుతూ లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని వేదపండితులు తెలియజేశారు.

# ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



**తిరువూరు,కలంకౌంటర్ :** ఎన్టీఆర్ జిల్లా – తిరువూరు నియోజకవర్గం – వికసిత భారత్ కార్యక్రమం గంపలగూడెం మండలం దుందిరాలపాడులో శనివారం జరిగింది. భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పోలే శాంతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నానో యూరియా ఎరువుల వాడకం, ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లు, పసల్ బీమా యోజన గురించి రోడ్లు,రక్షిత మంచినీటి పథకాలు ప్రధాన మంత్రి కిసాన్ యోజన గూర్చి వివరించారు. మహిళలకు ఉచిత ఉజ్వల యోజన గ్యాస్ స్టవ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ అన్నవరపు క్రాంతి కుమార్, కనపర్తి గోపాలకృష్ణ, మండల అధ్యక్షులు తుమ్మల మోహనరావు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ..



**కర్లపాలెం,కలంకౌంటర్ :** బాపట్ల జిల్లా కర్లపాలెం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద కర్లపాలెం మండల శాఖాధికారిణి ఎన్. విజయశ్రీ శనివారం 2024 నూతన సంవత్సర ఎస్టీయూ క్యాలెండర్, డైరీ, గోడ పత్రిక లను ఆవిష్కరించారు. కార్యక్రమం ను ఉద్దేశించిఎమ్.ఈ.ఓ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. కార్యదర్శి ఓ. శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల ముందుండి ఎస్టీయూ పోరాడుతుందన్నారు. 11వ పీ.ఆర్.సి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మండల కోశాధికారి బి. సుబ్బారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగరాజు, సీనియర్ నాయకులు కె. బుజ్జిబాబు, ఆర్. అప్పారావు, బి. శ్రీనివాసరావు, ఏ. సంగీత బాబు, డి. ఆదినారాయణ, వి. శ్రీనివాసరావు, పీ డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు వీలుగా ఓట్ల లెక్కింపు గదులను సిద్ధం చేయాలి

● జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు వీలుగా ఓట్ల లెక్కింపు గదులను సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి నగరంలోని కృష్ణ విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ బ్లాకును సందర్శించారు. రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఏడు శాసనసభ నియోజకవర్గాలు, మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కార్యక్రమం విశ్వవిద్యాలయంలో జరగనుందన్నారు. ఇందుకోసం అవసరమైన ఓట్ల లెక్కింపు హాళ్లను, స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించి ఎంపిక చేశారు. అక్కడ క్కడా సీలింగ్ తదితర మరమతులు వెంటనే చేయాలని సూచించారు. ఓట్ల లెక్కింపు సిబ్బంది, రాజకీయ పార్టీల అభ్యర్థుల ఏజెంట్లు రాకపోకలకు వీలుగా కౌంటింగ్ హాలు విశాలంగా ఉండాలని సూచించారు. ఓట్లు లెక్కింపు కోసం వచ్చే వారి వాహనాలను నిలిపేందు కోసం అవసరమైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంట విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జి జ్ఞానమణి, డిఆర్ఓ పెద్దిరోజా, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణి, డిఎంఓ నాగేశ్వర్ నాయక్ ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, తహసిల్దార్ శ్రీవిద్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, డిటి శ్యామ్, మండల సర్వేయర్ రాజబాబు, వీఆర్వోలు, విశ్వవిద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరించండి

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం గజేంద్ర విజ్ఞప్తి



**గన్నవరం,కలంకౌంటర్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశం రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా గన్నవరంలో జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి,కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్ కుమార్ చౌహాన్ ను కలిసి ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వ్యవసాయంతో పాటు ఆక్వా రంగం కూడా పెద్ద ఎత్తున నష్టపోతుందని దళారి చేతిలో మోసపోతున్నారని పంటకు గిట్టుబాటు ధర రాక ఇబ్బందులు పడుతున్నారని ఈ రాష్ట్ర ప్రభుత్వంఆక్వా రైతులకు కరెంటు సబ్సిడీ ఎత్తివేసిందని.ఆక్వా రైతులకు వెంటనే సబ్సిడీ కరెంటు ఇవ్వాలనిఆక్వా రైతులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసిక్వాలిటీ నేతలు మందులు చాప సీడు రొయ్యలసీడుఅందించాలని రైతు పంటకు మంచి ధర వచ్చే విధంగాచూడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల గోడు పట్టించుకోవట్లేదని కేంద్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయాలని వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంత వెంకట గజేంద్రరావు రాష్ట్ర మత్స్యకార సెల్ కన్వీనర్ బొమ్మిడి గణేష్ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బోర్ర సాంబశివరావు సైకం రాజశేఖర్ అనంత నగేష్ తదితరులు ఉన్నారు

# ఫైనల్స్ కు చేరిన సౌత్ జోన్ టెన్నిస్ టోర్నీ

● ఫైనల్స్ కు చేరిన ఆంధ్ర, ఎస్.ఆర్.ఎమ్. వర్సిటీలు ● నేటికి వాయిదా పడిన ఫైనల్ మ్యాచ్







**స్పోర్ట్స్ ప్రతినిధి,కలంకౌంటర్ :** కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విజయవాడ ఆంధ్ర లయోల కళాశాలలోని టెన్నిస్ అకాడమీలో జరుగుతున్న దక్షిణ మండల అంతర విశ్వ విద్యాలయాల టెన్నిస్ పురుషుల టోర్నమెంట్ ఫైనల్స్ కు చేరుకుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఎస్.ఆర్.ఎమ్ విశ్వవిద్యాలయం జట్లు ఫైనల్స్ కు అర్హత సాధించాయి. శనివారంతో సౌత్ జోన్ టెన్నిస్ పురుషుల టోర్నీ ముగియాల్సి ఉన్నప్పటికీ సెమీ ఫైనల్స్ హోరా హోరీగా జరగడంతో ఫైనల్ మ్యాచ్ ను నిర్వాహకులు ఆదివారంకు వాయిదా వేశారు. సౌత్ జోన్ నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఎస్.ఆర్.ఎమ్ విశ్వవిద్యాలయం, భారతీయార్ విశ్వవిద్యాలయం, కె.ఎల్.డీమ్డ్ విశ్వవిద్యాలయం నాలుగు జట్లు అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల టెన్నిస్ పురుషుల టోర్నమెంట్ కు అర్హత సాధించాయి. టోర్నీ నిర్వహణకు అనుబంధ కళాశాలల సిబ్బంది సహకారం పూర్తిస్థాయిలో అందించారని రిజిస్ట్రార్ బ్రహ్మచారి తెలిపారు. ఆదివారం సాయంత్రం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్, వర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొంటారని కన్వీనర్ డా.జె.వి.నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

# అందరం కలిసికట్టుగా పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేయవలసిన అవసరం ఉంది

గుడివాడ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము



**గుడివాడ,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి మరియు ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు గోకవరపు సునీల్ ను ఆయన నివాసం వద్ద గుడివాడ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము కలవడం జరిగింది. 2024 ఎన్నికలలో గుడివాడలో తెలుగుదేశం పార్టీ జెండా మళ్లీ ఎగరాలి అంటే అందరం కలిసికట్టుగా పార్టీ సిద్ధాంతాలకు లోబడి పని చేయవలసిన అవసరం ఉందని సునీల్ కు వివరించారు. ప్రేమ పూర్వకంగా తన నివాసానికి వచ్చిన వెనిగండ్ల రాముకు గోకవరపు సునీల్ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా దృశ్యాలువా కప్పి సత్కరించారు. తప్పకుండా 2024 లో తెలుగుదేశం జెండా ఎగిరేల రాము విజయానికి తన శక్తి కొలది పనిచేస్తానని. సునీల్ తెలియజేశారు. తాను మాత్రమే కాకుండా ఆర్యవైశ్య సంఘము నుండి అనేక మందిని తెలుగుదేశం వైపు పయనించేలా చేసి 2024 ఎన్నికలలో గుడివాడ నుండి రాము అఖండ మెజార్టీతో గెలుపొందేందుకు తమందరం సైనికులుగా రాము వెనక నడుస్తామని తెలిపారు. ఈ ఆత్మీయ కలయికలో నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు పరిసే వెంకటేశ్వరరావు, తిరువీధుల సుబ్బారావు, కొత్త మురళి, పాల్గొనడం జరిగింది.

# లోకేష్ ను కలిసిన డూండి రాకేష్



**విజయవాడ,కలంకౌంటర్ :** రానున్న కాలంలో తెలుగు వాణిజ్య విభాగం చేయబోయే కార్యక్రమాలు గురించి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని వారి నివాసం నందు కలిసి చర్చించిన తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండి రాకేష్.

# న్యూ ఇయర్ వేడుకలకు నిబంధనలు కచ్చితంగా పాటించాలి - ఎస్ ఐ నాగరాజు



**కొండపి,కలంకౌంటర్ :** మండల ప్రజలకి, నాయకులకి, అధికారులకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొండపి ఎస్ఐ నాగరాజు.న్యూ ఇయర్ వేడుకలకు పోలీస్ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందే నని పోలీస్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొండపీ ఎస్ ఐ నాగరాజు హెచ్చరించారు.న్యూ ఇయర్ వేడుకల్లో డిసెంబర్ 31 నుంచి జనవరి ఒకటో తేదీ సాయంత్రం వరకు. నలుగురు కంటే. ఎక్కువమంది రోడ్డుపై ఉండకూడదు. ఎక్కడపడితే అక్కడ విందులు ఏర్పాటు చేయకూడదు, డీజేలు సౌండ్ పొల్యూషన్ చేయకూడదు,రికార్డింగ్ డ్యాన్సులు నిషేధం, డిసెంబర్ 31వ తేదీ రాత్రి. 9 గంటల తర్వాత. యువత మోటార్ బైకుల పై తిరగరాదు, మద్యం సేవించి వాహనాలు నడిపితే. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. రాత్రిపూట పోలీస్ నిగా ఏర్పాటు చేశామని.. ఎస్ ఐ వై నాగరాజు తెలిపారు.

# అంకితభావంతో పనిచేసి ఉన్నతంగా రాణించాలి - కలెక్టర్ దినేష్ కుమార్

● విధి నిర్వహణలో ఏ పని అప్పగించిన బాధ్యతయుతంగా పనిచేయాలి డిపిఓ నారాయణరెడ్డి



**ఒంగోలు,కలంకౌంటర్ :** ప్రభుత్వ కార్యకలాపాలను ,కార్యాలయములలో ఉత్తర ప్రత్యుత్తరాలు పై అవగాహనా పెంచుకొని అంకితభావంతో పనిచేసి ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. శనివారం ఎస్ సి, ఎస్ టి బ్యాక్ లాగ్ ఖాళీలు, వికలాంగుల కోట క్రింద జూనియర్ సహాయకులు గా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, బాపట్ల జిల్లా వారి కార్యాలయము నందు నియమిస్తూ పొట్లూరి నరేష్ కు కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ నియామకా పత్రము ను అందజేశారు. తదుపరి జిల్లా పంచాయతీ అధికారి జి వి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసి ఉన్నతంగా రాణించాలని అన్నారు. అలాగే విధి నిర్వహణలో ఏ పని అప్పగించిన బాధ్యతయుతంగా పనిచేసి ఉన్నతాధికారుల గుర్తింపు పొందాలని ఆదేశించారు. అనంతరం పొట్లూరి నరేష్ కలెక్టర్ కి, జిల్లా పంచాయతీ అధికారి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మర్యాద పూర్వక కలయిక



**విజయవాడ,కలంకౌంటర్ :** అసిస్టెంట్ గవర్నమెంట్ లాయరు ((హైకోర్టు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్) డొక్కు కోటేశ్వరావు ని బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గౌరిపర్తి హరికృష్ణ ప్రసాదు,నియోజకవర్గ అధ్యక్షులు పల్లపాటి చిన్న బాబు ఆధ్వర్యంలో మెమంటో తో ఘనంగా సత్కరించారు.


# శస్త్ర చికిత్సకు చేయూతనిచ్చిన జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బండి రామకృష్ణ మాట్లాడుతూ ముంజలూరు గ్రామ నివాసి బసవ పాండురంగ ఇటీవల ప్రమాదంలో గాయపడి కాలుకు శస్త్ర చికిత్స చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని నిరుపేద అయిన పాండురంగ పరిస్థితి తమ దృష్టికి వచ్చిందని అన్నారు. వైద్యుల సూచన మేరకు 50 వేల రూపాయలతో కాలుకు లిశస్త్ర చికిత్స చేపించామనికోలుకునే వరకు కుటుంబాన్ని ఆదుకుంటామని బాధితునికి భరోసా ఇస్తూ పదివేల రూపాయలు నగదును అందజేశామని రామకృష్ణ తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ రాజకీయాల్లో సేవే మార్గంగా జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ పనిచేస్తున్నారని ఇప్పటివరకు 500 కు పైగా గడచిన ఈ ఐదేళ్లలో సేవా కార్యక్రమాలు చేపట్టారని ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ తన మానవత్వాన్ని చాటుకుంటున్నారని అందులో భాగంగా నిరుపేద అయిన బసవ పాండురంగకు కాలుకు శస్త్ర చికిత్స చేయించి ఈరోజు మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో10,000వేల రూపాయల నగదును అందించారని గడ్డంరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్,యూత్అధ్యక్షులు కూనపురెడ్డిప్రసాద్, డివిజన్ ఇన్చార్జులు జనసేన పార్టీ నాయకులు కర్రి మహేశ్,శాయన శివ,కొక్కు లక్ష్మణ్, ఈవనమణిబాబు,బీరం సుదర్శన్,గణేశ్,రాం జ్యోతి, సాయి గణేష్, హర్ష,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భగవాన్ శ్రీ రమణమహర్షి 144 వ జయంతి

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రతిఒక్కరు సాటిమానవులలో భగవంతుడిని చూడాలని ప్రముఖ న్యాయవాది విజయవాడ రమణ కేంద్రం నిర్వాహకులు కె.ఎస్.ఆర్. హేమంత్ కుమార్ అన్నారు .బందర్ మండలం తాళ్లపాలెం శివారు పాతారెడ్డిపాలెం లో గల శ్రీ సాగరతీర రమణ ఆశ్రమంలో భగవాన్ అరుణాచలం రమణ మహర్షుల 144వ జయంతి నీ ఘనంగా నిర్వహించారు ..ఇ సందర్భంగా భక్తులకు రమణ మహర్షి యొక్క పుట్టుక .చరిత్ర .అరుణాచలం క్షేత్రంగొప్పతనం తెలియపరిచారు. ప్రతిఒక్కరు దైవం పట్ల నమ్మకంతో ఉండాలన్నారు .రమణ మహర్షి సాధారణ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు . భక్తి బావాలతో చేసేప్రతి పని విజయవంతం అవుతుందన్నారు .గురువులు యొక్క గొప్పతనాన్ని జె.మల్లిఖార్జున ప్రసాద్ వివరించారు .రెండు కోట్ల రమణ కోటి పుస్తకాల భూస్థాపన కేంద్రాన్ని పూలతో అలంకరించారు . ఉదయం నుండి పూజలు అరుణాచల నామ స్మరణ ..సంకీర్తన .అక్షర మణమాల పారాయణం నిర్వహించారు . భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమాలును డి.విజయలక్ష్మి ,బి. మస్తాన్ రావు,ఇమ్మానేనిశోభనాద్రి , కె.దేవేంద్రప్రసాద్ పర్యవేక్షించారు . ఈ కార్యక్రమం లో కేంద్ర ఫిలిం సెన్సారు బోర్డు మెంబర్ వడ్డి ఓంప్రకాష్ నారాయణ,జిల్లా ప్రభుత్వ న్యాయవాది శీతల ప్రసాద్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ , వడ్డీ జితేంద్ర , మండల దుర్గాప్రసాద్, జి.వీ.రమణ, 15వార్డ్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి



వనజ,రమణమహర్షి కేంద్ర భక్తులు పాల్గొన్నారు .ప్రముఖ రచయత ఎమ్.ఆర్. నాగేశ్వరరావు రచించిన అరుణచలం మహాత్యం మరియు నేను ఎవరు అనే పుస్తకాలను కె.ఎస్.ఆర్ హేమంతకుమార్ ఆవిష్కరించారు .అరుణాచల సంకీర్తనలతో రమణ కేంద్రం మార్మోగింది.

# శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్..

- నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్..
- మద్యం సేవించి వాహనాలను నడిపిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఉపేక్షించబోము.. ఎస్పీ వకుల్ జిందాల్



**బాపట్ల, కలంకౌంటర్ :** జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, మద్యం సేవించి వాహనాలను నడిపిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. శనివారం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఆకతాయి పనులకు పాల్పడకుండా, ఎదుటివారిని ఇబ్బంది పెట్టకుండా వ్యవహరించాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేయవద్దని, బైక్ ల సైలెన్సర్ లు తీసివేసి రణగొణ ధ్వనులను సృష్టిస్తూ వాహనాలను నడిపినా, మద్యం సేవించి వాహనాలను నడిపిన సదరు వాహనాలను సీజ్ చేసి వాహన చోదకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. గుంపులు, గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేసే వారిని ఉపేక్షించబోమన్నారు. బాణాసంచా కాల్చడం, పరిమితికి మించిన ధ్వనితో డీజేలు ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగాలలో చేరాలంటే ఇబ్బందులు ఎదురవుతాయని గ్రహించాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి నమోదైన కేసులతో నూతన సంవత్సరంలో అడుగు పెడతారో (లేదా) నూతన సంతోషంతో కొత్తగా ఎంచుకున్న ఆశయాలను ఛేదించాలనే లక్ష్యంతో నూతన సంవత్సరంలో అడుగుపెడతారో అనేది దృష్టిలో ఉంచుకొని యువత శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ 2023 వ సంవత్సరం డిసెంబర్ 31 శనివారం రాత్రి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యమైన కూడళ్ళలో పికెట్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గత గణాంకాలను పరిశీలిస్తే డిసెంబర్ 31 రాత్రి ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది కనుక విస్తృతంగా డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, మద్యం మత్తులో ఎవరైనా వాహనాలు నడిపినా, బైక్ ల సైలెన్సర్ లు తీసివేసి రణగొణ ధ్వనులను సృష్టిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలు నడిపినా, అతివేగంగా వాహనాలను నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చెయ్యాలన్నారు. మైనర్లు వాహనాలను నడిపితే ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకొని వాహన యజమానిని, మైనర్ ల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బంది కలిగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైన్ షాప్ లు, బార్ లు, రెస్టారెంట్లు, ఇతర దుకాణాలు, హోటళ్ళు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# అనారోగ్య కారణాల వల్ల నూతన సంవత్సర వేడుకలకు హాజరు కాలేకపోతున్నాను - ఎమ్మెల్యే అన్నా

- జనవరి ఒకటి రోజు సేవా కార్యక్రమాలు చెయ్యమని శ్రేణులకు అన్నా పిలుపు



**కందుకూరు,కలంకౌంటర్ :** అనారోగ్య కారణాలవల్ల నూతన సంవత్సర వేడుకలకు హాజరు కాలేకపోతున్నానని గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు తన అభిమానులకు విజ్ఞప్తి చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్ని నిరాడంబరంగా నిర్వహిద్దాం, బొకేలు,దండలు మానేద్దాం, సేవా కార్యక్రమాలు చేపడదాం అందరికీ ఆదర్శంగా నిలుద్దాం అని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, గిద్దలూరు నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులకు,శ్రేణులకు,అభిమానులకు, ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.2023 కు వీడ్కోలు పలికి 2024 కు సాదర స్వాగతం పలుకుదాం అని అన్నారు.నూతన సంవత్సర వేళ,కోటి కాంతుల ఉషోదయం,మనందరి జీవితాల్లో సంతోషంపు హరివిల్లును నింపాలని భగవంతుని మనసారా ప్రార్థిస్తున్నానని నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనారోగ్య కారణాల వల్ల మీ అందరి సమక్షంలో వేడుకలకు హాజరు కాలేకపోతున్నాను అన్యదా భావించవద్దు, నూతన సంవత్సరం రోజున నియోజకవర్గంలో పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజ్ఞప్తి చేశారు.



ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ కిరణ్ మర్యాదపూర్వకంగా దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు వంటిపల్లివెంకటేశ్వరరావు ని వారి ఇంటి వద్ద కలిసి ఏలూరు రైల్వే స్టేషన్ కి స్పెషల్ ట్రైన్ మాల్డా టౌన్ నుండి బెంగళూరు అమృతభారత్ రైలు ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన దృశ్యం.
-ఏలూరు,కలంకౌంటర్ :

# రాస్తారోకో నిర్వహించిన అంగన్వాడీకార్యకర్తలు




**కందుకూరు,కలంకౌంటర్ :** సిఐటియు జిల్లా నాయకులకు అక్రమ అరెస్టులకు నిరసనగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కందుకూరు పోస్ట్ ఆఫీస్ సెంటర్లో రాస్తారోకో చేసిన అంగన్వాడీలు, సిఐటియు నాయకులు డి రామ్మూర్తి ,ఎస్ పవన్ కుమార్

# శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆదాయం రూ 5,56,363/-లు




**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గం మాలకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆదాయం రూ 5,56,363/-లు వచ్చాయని ఆలయ సహాయ కమిషనరు, కార్యనిర్వాహణాధికారి కే బీ శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ మాల్యా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి పంచామృతాభిషేకం, హోమం, అష్టోత్తరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవోడు కేబీ శ్రీనివాసరావు స్వయంగా దగ్గరుండి అన్నీ ఏర్పాట్లు చేశారు . ఆలయ ఈవో అన్న ప్రసాదం వద్దనే ఉండి అన్న ప్రసాదం వద్ద భక్తులకి అన్న ప్రసాదం అందే విధానాన్ని పర్యవేక్షించారు. భక్తులు పొంగళ్ళు పెట్టి స్వామివారికి నైవేద్యం సమర్పించుకున్నారు. అన్న ప్రసాదానికి భక్తులు రూ 1,53,588/-లు విరాళాలు అందజేశారు.వి వి పాలెం ఎస్సై నాయక్ భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తన సిబ్బందితో విధులు నిర్వహించారు.

# శ్రీ ప్రతిభలో నూతన సంవత్సర వేడుకలు



**కందుకూరు,కలంకౌంటర్ :** స్థానిక శ్రీ ప్రతిభ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు కళాశాల సీఈఓ నల్లూరి జయప్రకాష్ నారాయణ విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మరింత ఉత్సాహంతో 2024వ సంవత్సరంలో బాగా చదివి కళాశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యాక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.


# జగనన్నే ఎందుకు కావాలంటే




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం మండలం పెదపట్నం లో జరిగిన "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే " కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు పేర్ని కృష్ణ మూర్తి , మండల కన్వీనర్ వాలిశెట్టి రవి శంకర్, సర్పంచ్,కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, అభిమానులు.

# నో యువర్ పోలింగ్ స్టేషన్, నో యువర్ ఓట్ ప్రత్యేక డ్రైవ్

- 2023లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో ప్రగతిపథంలో ఎన్‌టీఆర్ జిల్లా
- కొత్త సంవత్సరంలో అందరికీ శుభం కలగాలి
- మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ,కలంకౌంటర్ :** ఎన్నికల్లో ఓటర్ల పూర్తిస్థాయి భాగస్వామ్యం ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు మూలమని.. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకునేందుకు వీలుగా కొత్త సంవత్సరంలో నో యువర్ పోలింగ్ స్టేషన్ (Know your Polling Station), నో యువర్ ఓట్ (Know Your Vote) ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. కొత్త సంవత్సరం 2024కు ఆహ్వానం పలుకుతున్న శుభసందర్భాన్ని పు రస్కరించుకొని శనివారం కలెక్టర్ క్యాంపు కార్యా లయ సమావేశమందిరంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. మీడియా ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సం దర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసం క్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమల్లో ఎన్టీఆర్ జిల్లా 2023లో ప్రగతిపథంలో పయనించిందని.. 2024లోనూ ఇదే విధంగా మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవానికీ సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు, ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 సవాళ్లతో కూడుకున్న కార్యక్రమాలు అయినప్పటికీ ప్రభుత్వ మార్గనిర్దేశనం, అధికార యంత్రాంగం సమన్వయంతో మెరుగైన పనితీరు కనబరిచినట్లు వివరించారు. కొత్త సంవత్సరంలో సాధారణ ఎన్నికలు జరగనున్నాయని.. అందరి సహకారంతో వీటిని విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఓటర్ హెల్ప్‌లైన్ ప్లాట్‌ఫారం వంటివాటిపైనా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. 2024లో మీడియా మిత్రులందరికీ శుభం జరగాలని.. ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నట్లు కలెక్టర్ డిల్లీరావు అన్నారు. కార్యక్రమంలో డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, పీఆర్వో వి.వి.ప్రసాద్, ఐ అండ్ పీఆర్ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

# ఘనంగా తాతా పెద్ద కన్నయ్య జయంతి



**ఒంగోలు, కలంకౌంటర్ :** శ్రీ బాపూజీ కాంప్లెక్స్ వ్యవస్థాపక అధ్యక్షులు తాత వీరరాఘవ స్వామి విరాపు పెద్ద కన్నయ్య 105వ జయంతి సందర్భంగా శనివారం బాపూజీ కాంప్లెక్స్ బ్యాంక్ ప్రాంగణంలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో బాపూజీ కాంప్లెక్స్ ప్రెసిడెంట్ కోడూరు సత్యనారాయణ, ట్రెజరర్ బియ్యపు వరదరాజులు అలాగే ఒంగోలు సూపర్ బజార్ చైర్మన్ తాతా బద్రీనాథ్, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ తాత ప్రసాద్ ,కోడూరి కిషోర్ ,తాత పాప ,పతంజలి యోగ రాష్ట్ర అధ్యక్షులు గంధవళ్ల బాలసుబ్రమణ్యం , కాంప్లెక్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ , వెంకటప్పయ్య తదితరులు పాల్గొని ఈ కార్యక్రమంలో ఈ కాంప్లెక్స్ నిర్మాణ నిర్వహణ బాధ్యతల చేపట్టిన తాత వీర రాఘవస్వామి 470 షాపులకు పైగా నిర్మాణం చేయించి వాటి అభివృద్ధికి ఎంతో కృషి చేసి ఏసియా కంట్రీలోనే అతిపెద్ద కాంప్లెక్స్ గా దీనిని ప్రసిద్ధిగాంచారని వారి సేవలు మరువలేనివని వారి వారసత్వంగా వచ్చిన తర్వాతి వారందరూ కూడా అదే విధంగా సేవలందిస్తున్నారని దీనంతటికీ ప్రధాన కారణం తాత వీరు రాఘవస్వామి కమిట్మెంట్ డేడికేషన్ ముఖ్యమంత్రి వారి కుటుంబ సభ్యులు కాంప్లెక్స్ లో పనిచేస్తున్న చిన్న క్రింద సాయి ఉద్యోగస్తులకు సుమారు 100 మందికి దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు.

# ఇళ్ల నిర్మాణం పేరిట భారీ కుంభకోణం.. ప్రధాని నరేంద్ర మోడీకి పవన్ కల్యాణ్ లేఖ



**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీలో ఇళ్ల నిర్మాణం పేరిట భారీ కుంభకోణం జరిగిందని, దీనిపై సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీకి ఆయన 5 పేజీల లేఖ రాశారు. వైసీపీ పాలనలో భూసేకరణ పేరిట రూ.32,141 కోట్ల నిధులు దుర్వినియోగం చేశారు. ఇళ్ల పట్టాలు, నిర్మాణంపై ప్రభుత్వం భిన్న ప్రకటనలు చేస్తోంది. సీబీఐ వంటి సంస్థలతో దర్యాప్తు చేయిస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు భూ సేకరణలో కీలకంగా వ్యవహరించారు. గతంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను కూడా పూర్తిగా లబ్ధిదారులకు ఇవ్వలేదు. 6.68 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తయితే 86,984 మందికే ఇచ్చారు. ప్రభుత్వం తీరుతో మిగతా లబ్ధిదారులు విసుగుచెందారని పవన్ తన లేఖలో పేర్కొన్నారు.

# వైసీపీ మునుగుతున్న నావ :మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** 2019లో ఇచ్చిన హామీలు, మేనిఫెస్టో, పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు కాలేదు, సంక్షేమం పేరు బటన్ నొక్కడం, బూటకపు మాటలు చెప్పడం మాత్రమే మిగిలిందని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ జగన్ 730 హామీలు ఇచ్చారని, 21 పూర్తిగా అమలు చేశారని, 88 పాక్షికంగా అమలు చేశారన్నారు. 621 హామీల అమలే చేయలేదన్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఏ దిశగా అడుగులు వేస్తున్నారో తెలియడం లేదని అన్నారు. 85 శాతం హామీల అమలు చేయలేదని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళి మోడీకి సలాం చేస్తున్నారన్నారు. అమరావతిని స్మశానంలా మార్చేశారని మండిపడ్డారు. విశాఖ పరిపాలన రాజధాని అని చెప్పి ఒక్క పని కూడా చేయలేదన్నారు. పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేసారన్నారు. వైసీపీ మునుగుతున్న నావ అని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# బీటెక్ రవికి భద్రత కల్పించండి : డీజీపీకి అచ్చెన్నాయుడు లేఖ



**అమరావతి,కలంకౌంటర్ :** టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవికి భద్రత కల్పించాలంటూ డీజీపీకి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. ఈ నెల 29న బీటెక్ రవికి గన్‌మెన్లను తొలగిస్తూ పోలీసుశాఖ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు తొలగించిన భద్రతను పునరుద్ధరించాలని కోరారు. 2006 నుంచి ఆయనకు భద్రత ఉందని తెలిపారు. ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీటెక్ రవి కాన్వాయ్‌పై కొందరు దాడి చేసినట్లు చెప్పారు. ఆయనకు ప్రాణ హాని, ఆస్తి నష్టం జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అచ్చెన్న లేఖలో పేర్కొన్నారు.

# ఏకలవ్య విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బుర్రా తో కలిసి పాల్గొన్న దేవకి





కనిగిరి ఆర్ అండ్ బి గెస్ట్ గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏకలవ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని ఎమ్మెల్యే బుర్రా తో కలసి రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఎంఇఓ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమం లో బుర్రా మాట్లాడుతూ ఏకలవ్య విగ్రహం కనిగిరిలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గురువుకి దక్షిణగా బొటనవేలి ఇచ్చిన గొప్ప వ్యక్తి ఏకలవ్యుడు అని అన్నారు. దేవకి మాట్లాడుతూ గురు భక్తిని సమాజానికి చాటి చెప్పింది గొప్ప శిష్యుడు ఏకలవ్యుడు అని అన్నారు. అటువంటి మహనీయుని విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే బుర్రాను, దేవకిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్,కౌన్సిలర్ సతీష్, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, రంగనాయకుల రెడ్డి, దొంతులూరి ప్రకాశం,కాలాక్ తదితరులు పాల్గొన్నారు.

**–రవికుమార్,9346935672**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సినీ హీరో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ


–తెలంగాణ, కలంకౌంటర్ :

# షర్మిల ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె వెంటే : ఆళ్ల రామకృష్ణారెడ్డి



**మంగళగిరి,కలంకౌంటర్ :** వైతెపా అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్‌కు వెళ్లేది నిజమే అయితే తానూ ఆమె వెంటే నడుస్తానని ఇటీవల ఎమ్మెల్యే పదవికి, వైసీపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) వెల్లడించారు. మంగళగి రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడారు. నేను ఏ పార్టీలో ఉంటాననేది కాల మే నిర్ణయిస్తుంది. వైసీపీకి నేను ఎంత సేవ చేశానో నాకు తెలుసు. నేను సర్వస్వం పోగొట్టుకున్నాను. ఇకపై వైఎస్ షర్మిల వెంట నడుస్తా. షర్మిలమ్మ ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె వెంటే ఉంటా. వైసీపీకి సిద్ధాంతాలు ఉండాలి. మంగళగిరి ప్రజలు అభివృద్ధి ని కోరుకుంటున్నారు. రూ.1200 కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి రూ.120 కోట్లను మాత్రమే కేటాయించారు. నా సొంత డబ్బుతో నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు చేశా. 50 ఏళ్లలో జరగని అభివృద్ధి నాలుగేళ్లలో చేసి చూపించా. స్వయంగా నేనే రూ.8 కోట్ల వరకు బయట అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు ఇచ్చాను. లోకేశ్‌ను ఓడించిన నాకు సహకారం అందించకపోతే ఎలా? నేను ఎవరినీ నిందించడం లేదు. నిధులు మంజూరు చేస్తానని నాకు ధనుంజయ రెడ్డి చాలా సార్లు సందేశాలు పెట్టారు. ఎన్నికలు దగ్గరకు వచ్చినా ఇంకెప్పుడు నిధులు మంజూరు చేస్తారు.

# జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో పేర్ని కిట్టు





**మచిలీపట్నం,కలంకౌంటర :** మచిలీపట్నం మండలం పొతేపల్లి లో జరిగిన "ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే " కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి, మండల కన్వీనర్ వాలిశెట్టి రవి శంకర్, ఇంచార్జి ,కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, అభిమానులు.

# నంది అవార్డు గ్రహీత అమ్మి రెడ్డి రజనీకి పలువురు ప్రశంసలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కన్వీనర్,ఉమ్మడి కృష్ణాజిల్లా దివ్యంగుల సంక్షేమ అధ్యక్షురాలు అమ్మిరెడ్డి రజిని కి తెలంగాణ రాష్ట్రంలోని ఇందిరా ఫౌండేషన్ సంస్థ సేవలకు గుర్తింపుగా నంది అవార్డును ప్రకటించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక ముందు కూడా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతానని ఇప్పటివరకు ఈ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిజియోథెరపీ అవసరమైన దివ్యాంగులు, పక్షవాత రోగులకు విశాఖపట్నంలోని రాణి చంద్రమతి దేవి ఆసుపత్రిలోని డాక్టర్లు పేదవారికి ఉచితంగా ఫిజియోథెరపీ అందజేస్తామని అవసరమైన వారు గాంధీ నగర్ లోని ఆఫీసు నందు సంప్రదిస్తే వారికి తగిన చికిత్స అందించబడుతుందని రజిని అన్నారు. ఈ సందర్భంగా అడ్వకేట్స్ విజయ, అయ్యప్ప లు సత్కరించి అభినందించారు.




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com